జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న ప్రజాజ్యోతి జాతీయ దినపత్రికకు నిజామాబాద్ జిల్లావ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

సంప్రదించవలసిన నెంబర్లు
9493175631, 9908327950
7989694528, 9440231967



జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం- ప్రజల కోసం
## నిజామాబాద్
శుక్రవారం, 26, జులై 2024 | 4 పేజీలు

## అటవీ బేస్ క్యాంప్ సిబ్బందిపై దాడి



2లో..

# మళ్ళీ ఊపందుకున్న హుండీ దందా

- ఆన్లైన్ సేవలు విస్తరించిన అవగాహన కరువు
- గల్ఫ్ నుంచి హుండీ ద్వారా డబ్బులు పంపుతున్న వలస కార్మికులు
- తాజాగా వెలుగు చూసిన మోసం
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

ఆర్మూర్, జులై 25 (ప్రజా జ్యోతి ): బ్యాంకింగ్ ఆన్లైన్ లో నగదు బదిలీ, యూపీ ఐ సేవ విస్తరించిన హుండీ దందకు ఇంకా బ్రేక్ పడలేదు. విదేశాల ఉంటున్న వలస కార్మికులు తమ వేతనం సొమ్మును ఇంటికి పంపించడానికి హుండీ వ్యాపారులను ఆశ్రయిస్తున్న దాన్ని చూస్తే... ఈ దండ ఎంత జోరుగా సాగుతుందో వెల్లడవుతోంది.

4లో..



## పాఠశాల పనులను పరిశీలించిన ఎంపీడీవో



**రెంజల్ ప్రజా జ్యోతి జూలై 25 :** జూపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్నటువంటి పనులను ఎంపీడీవో శ్రీనివాస్ పరిశీలించారు. గురువారం రెంజల్ మండలంలోని దూపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలలో అభివృద్ధి జరుగుతున్నటువంటి పనులపై స్థానిక ఉపాధ్యాయులతో మరియు కాంట్రాక్టర్ తో ఆయన మాట్లాడారు. పనులను పూర్తిస్థాయిలో త్వరగా పూర్తిచేయరన్నారు. దూపల్లెలోని గ్రామపంచాయతీలో రికార్డులను పరిశీలించారు. కూనేపల్లి గ్రామంలో చేపడుతున్నటువంటి సనిటేషన్ పనులను ఎంపీడీవో పరిశీలించారు. ఆయన వెంట ఏ ఈ, పంచాయతీ కార్యదర్శి శివకృష్ణ, పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, తదితరులు ఉన్నారు.

## పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన డీ ఎల్ పి ఓ మధుకర్



**బోధన్,జూలై 25(ప్రజా జ్యోతి) :** నూతనంగా డీ ఎల్ పి ఓ గా పదవీ బాధ్యతలు చేపట్టిన మధుకర్ గురువారం బోధన్ మండలంలోని ఆమ్దాపూర్, ఊటుపల్లి,రాజీవ్ నగర్ తాండ గ్రామాల్లో పర్యటించారు. వర్షాకాలం దృష్ట్యా గ్రామాల్లోని పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. గ్రామాల్లో ముళ్ళ పొదలను,బురద గుంటలను పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఊట్పల్లి కార్యదర్శి సుభాష్ రెడ్డి అందాపూర్ కార్యదర్శి రంజిత్ కుమార్ రాజీవ్ నగర్ తండా కార్యదర్శులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలి

**ఎడపల్లి,జూలై 25 (ప్రజా జ్యోతి) :**

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బాలబాలికల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయడమే ఉపాధ్యాయుల లక్ష్యం అని ఏ ఆర్ పి క్యాంప్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ తెలిపారు. ఎడపల్లి మండలం ఏఆర్పి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నాటికి ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం 4వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రమేష్ మాట్లాడుతూ బాలబాలికలు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నారు. విద్యార్థులకు ఆటపాటలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు వారి భవిష్యత్తుకు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఉపాధ్యాయులు బోధించే అంశాలపై విద్యార్థులు ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. అనంతరం



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం పట్ల విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరిత, సాయిలు, స్రవంతి, సురేందర్ గౌడ్,రాజేశ్వర్, భూషణ్,రాజేశ్వరి,జయలక్ష్మి, గంగారాం,శి వానందం,పి ఆర్ పి సుమలత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ ను పరిశీలించిన డిఎల్పీఓ



**మాక్లూర్,ప్రజాజ్యోతి,జూలై 25:** ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్ ను డిఎల్పీఓ శ్రీనివాస్ గురువారం పరిశీలించడం జరిగింది. మండలంలోని చిక్లి గ్రామంలో జరుగుతున్న శానిటేషన్ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పల్లె పకృతి వనం,ఇంకుడు గుంతలు,నర్సరీ,కంపోస్టు షెడ్,అవెన్యూ ప్లాంటేషన్ ను పరిశీలించడం జరిగింది. అలాగే గ్రామంలో ప్రతి రోజూ శానిటేషన్ నిరంతరం జరగాలని,గ్రామాన్ని ఎల్లప్పుడూ పచ్చదనం, పరిశుభ్రతంగా ఉంచాలని గ్రామ ప్రజల జీవన ప్రమణ పెంపుకై కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నవీన్ కుమార్,కరోబారి సాయిలు,ఉన్నారు.

## నాటుడు ... నరుకుటకైన.....?

### యదేచ్ఛగా చెట్ల నరికివేత

### హరితహారంలో నాటిన మొక్కలే టార్గెట్





**ఆర్మూర్/ బాల్కొండ, జూలై 25 (ప్రజా జ్యోతి ):** హరితహారం లో భాగంగా రోడ్ల వెంబడి అవెన్యూ ప్లాంటేషన్ పేరుతో ప్రభుత్వ మొక్కలను నాటింది. అలా నాటిన మొక్కలు ప్రస్తుతం ఏపుగా పెరిగి చెట్లయ్యాయి. అలాంటి చెట్లను గ్రామాలలో ఇతర కమిటీలు నరికేసి కుప్పలుగా చేసి కుప్పల లెక్క చొప్పున టెండర్లు నిర్వహిస్తున్నారు... అసలు మొక్కలు నాటింది నరకటానికేనా అంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదివరకే ట్రాన్స్కో అధికారులు విద్యుత్ లైన్లో కింద ఉన్న తీగలు తగులుతున్నాయంటూ చెట్లను నరుకుతున్నారు. దీంతోనే సగం చెట్లు ఖాళీ అవుతున్నాయి. దానికి తోడు రైతుల పంట పొలాలకు నీడ వచ్చి పంటలు ఎదగడం లేదని రోడ్ల వెంబడి ఉన్న చెట్లు నరికి వేస్తున్నారు... . కట్టెలను టెండర్ వేస్తున్నారు. దీంతో చెట్లకు గొడ్డలి వేటు తప్పడం లేదు .. ప్రస్తుతం ప్రభుత్వం కూడా వన మహోత్సవం పేరుతో 4,100 మొక్కలను నాటుతున్నారు...నాటిన మొక్కలను సంరక్షించి చెట్లుగా ఎదిగేలా చేస్తున్నప్పటికీ చెట్లు గా మారిన తర్వాత నరుకుతున్నారు... దీంతో ప్రయోజనం లేకుండా పోతుంది... గతంలో మొక్కలను మేకలు జంతువులు తిన్న వాటి యజమానికి మొక్కకు రూ. 500/- రూపాయలు చొప్పున జరిమానా విధించేవారు.. ప్రస్తుతం చెట్లను నరికి వేస్తున్న ఎవరు పట్టించుకోవడం లేదు... ఉన్నత అధికారులు స్పందించి చెట్లను నరుకుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వన సంరక్షకులు వేడుకుంటున్నారు.

## అటవీ బేస్ క్యాంప్ సిబ్బందిపై దాడి

### నిందితులపై కేసు నమోదు

### ఆలస్యంగా వెలుగు వచ్చిన సంఘటన





**ఆర్మూర్, జూలై 25( ప్రజా జ్యోతి):** కమ్మర్ పల్లి అటవీ క్షేత్ర పరిధిలోని బేస్ క్యాంప్ సిబ్బందిపై దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే నర్సాపూర్ గ్రామానికి చెందిన ముగ్గురిపై కేసు నమోదయింది. ఎఫ్ ఆర్ వో రవీందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బషీరాబాద్ బీట్ పరిధిలోని కోనసముందర్ అటవీ ప్రాంతంలో మంగళవారం అర్ధరాత్రి నర్సాపూర్ కు చెందిన ముగ్గురు వ్యక్తులు జెసిబితో అటవీ భూమిని చదును చేస్తున్నారని సమాచారం అందడంతో సెక్షన్ ఆఫీసర్ రాజు, బీట్ ఆఫీసర్ సునీత, తిరుపతి వెళ్లారు, రిజర్వ్ ఫారెస్ట్ లో నుంచి బయటకు వస్తున్న జెసిబి ని విచారణ కోసం అటు అధికారులు ఆపేందుకు ప్రయత్నించగా, ఆపకుండా సదరు వ్యక్తులు నరసాపూర్ గ్రామం వైపు వెళ్లారు. బేస్ క్యాంపు సిబ్బందికి సమాచారం అందించగా,వారు చేరుకొని జెసిపిని నిలిపివేశారు, వాహనం లో నుంచి కిందికి దిగిన ముగ్గురు వ్యక్తులు బేస్ క్యాంపు సిబ్బందిపై దాడి చేయగా, వారు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అబ్దుల్ ముజాహిద్, గాఫర్ అబ్దుల్, జావిద్ అబ్దుల్ జుబేదర్, జెసిబితో ఉన్నట్లు గుర్తించారు. ఎఫ్ ఆర్ వో ఫిర్యాదు మేరకు పోలీసులు వారిపై కేసు నమోదు చేశారు. నిందితులపై గత ఏడాది అటవీ భూమి ఆక్రమణ కేసు నమోదయి ఉందని తెలిపారు.

## గురవమ్మకు అంత్యక్రియలు నిర్వహించిన గ్రామస్తులు

**రెంజల్ ప్రజా జ్యోతి జూలై 25 :** రెంజల్ మండలంలోని కూనేపల్లి గ్రామంలో గురువమ్మ మృతి చెందడంతో ఆమె అంత్యక్రియలను గ్రామస్తులు నిర్వహించారు. గ్రామస్తుల సమాచారం మేరకు గురువమ్మ గతంలో 1976లో గ్రామానికి వచ్చి అప్పటినుండి ఇప్పటివరకు గ్రామంలోని శివాలయంలో పూజలు నిర్వహిస్తూ ఉండేదని తెలిపారు. ఆమె గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందడంతో ఆమె అంత్యక్రియలకు గ్రామస్తులు ముందుకు వచ్చి దహన సంస్కరణలను గ్రామ శివారులో వైకుంఠధామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ నిర్వాకులు, గ్రామ పెద్దలు, భజన భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# బదిలీ పైన వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం





**ఆర్మూర్ జులై 25 ( ప్రజా జ్యోతి)**
ఆలూరు మండలం మిర్ధపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా గతం లో పనిచేసిన ఏ. రవి సుదర్శన్ నరేందర్ బదిలీ పైన వెళ్లారు . ఈ సంధర్భంగా మాట్లాడుతూ అనుభవాలు జ్ఞాపకాలను అనుభూతులను పంచుకున్నారు. పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు రాజశ్రీ మాట్లాడుతూ వీరు చేసిన సేవలు మరువలేనివాని ఈ స్కూల్ అభివృద్ధి కి వీరు చేసిన సేవలు మరిచిపోలేని అని కొనియాడారు.... కార్యక్రమంలో ఎస్ ఎం సి సభ్యులు తూర్పు సాయిరెడ్డి,రాజేందర్,రవి నుతుపల్లి గంగాధర్ ,ప్రదీప్, మహేందర్ ,రాకేష్, ప్రత్యేక అతిథిలుగా రమణ రాజేందర్ రిటైర్డ్ హెచ్ఎం రాంరెడ్డి ఉపాధ్యాయ బృందం. వి డి సి క్యాషియర్ ఏనుగు సాయిరెడ్డి (మాము)వైస్ క్యాషియర్ బాను ప్రకాష్ ,సభ్యులు గడ్డం గంగారెడ్డి,వై శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు..

## స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు విజయం సాధించేలా ప్రతి కార్యకర్త పాటుపడాలి



**ఆర్మూర్ జూలై 25( ప్రజా జ్యోతి ):** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాల్లోని ఆర్.ఎన్. బి.ఫంక్షన్ హాలులో మోర్తాడ్ మండల బిజెపి అధ్యక్షులు ఉప్పల నరేష్ అధ్యక్షతన బిజెపి మండల నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల విజయానికి కృషిచేసిన పార్టీ కార్యకర్తకు మండల బిజెపి అధ్యక్షులు పుప్పల నరేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అప్పుడు దేశం కోసం తమ పనులను సైతం వదులుకొని పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్లమెంట్ అభ్యర్థుల విజయానికి కృషి చేసిన మాదిరిగానే ఈ స్థానిక సంస్థ ఎన్నికల్లో తమ బిజెపి అభ్యర్థులు అధిక సంఖ్యలో గెలిచేలా పాటుపడాలని ఆయన కోరారు. లేనిపోని సాధ్యం కానీ హామీలను రైతులకు, మహిళలకు, ఉద్యోగులకు, నిరుద్యోగులకు, యువతకు ఉచిత హామీలు గుప్పించి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. గత బి.ఆర్.ఎస్ .పార్టీ సైతం అవినీతి అక్రమాలపై, బిజెపి నాయకులు, కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి అప్పటి ప్రభుత్వ పాలనపై వ్యతిరేక ఉద్యమాలను కొనసాగించడమే కాకుండా, పోలీస్ స్టేషన్లో సైతం కేసులు నమోదు కావడం, జైలులకు సైతం భయపడకుండా పోరాటాలు చేసిన ఘనత బిజెపి కార్యకర్తలదే నని కొనియాడారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం టిఆర్ఎస్ పార్టీ మాదిరిగానే ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని, రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేకంగా పోరాటాలు చేసి బిజెపి అభ్యర్థులు స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలిచేలా ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏపీ నాయకులు జె.డి. గంగారెడ్డి, భోగ దేవేందర్, పాలెం కుంట శ్రీనివాస్, పాలెం ఖయ్యూం, మాజీ ఎంపీటీసీ వడ్డం ప్రశాంత్, కోరం ప్రకాష్, కస్పాలక్ష్మీనరసయ్య, గోపిడి గంగారెడ్డి, రాము గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, వి. గంగారెడ్డి, వినాయక్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర్, రాడే మోహన్, సవీన్, నవీన్, మోహన్, పలువురు బిజెపి కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చిట్టాపూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్యం



**ఆర్మూర్, జులై 25 (ప్రజా జ్యోతి):** బాల్కొండ నియోజకవర్గం లోని చిట్టాపూర్, శ్రీరాంపూర్ గ్రామాలలోగురువారం రోజున బాల్కొండ మండల ఏ.పీ.వో. గంగ మోహన్, చిట్టాపూర్, శ్రీరాంపూర్, బాల్కొండ, గ్రామాల కార్యదర్శులు రజనీకాంత్, గణేష్, సాయి కృష్ణలు ఆ గ్రామాలను సందర్శించి పారిశుద్ధం సమస్యలను పరిశీలించారు. అంతేకాకుండా ఆయా గ్రామాలలో పారిశుద్ధ కార్మికులతో, ఉపాధి హామీ కూలీలతో, గ్రామంలోని నీటి నిలువ గుంతలలో మొరం,మట్టి, పోయించి చదును చేయించారు. గ్రామంలోని ప్రధానా వీధుల గుండా నీటి నిల్వ లేకుండా పారిశుద్ధ పనులను శుభ్రం చేయించారు. అలాగే ప్రతి వీధిలో పారిశుద్ధం పనులు చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్వాడి కేంద్రాల్లో, పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద, గ్రామాలలో,చెత్త చెదారం తొలగింపు, పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలను తొలగింప చేశారు. మురుగు కాల్వాలలో, సి.సి. డ్రైనేజీలలో చెత్త చెదారాన్ని తొలగింపజేసి, చెత్తని దూర ప్రాంతంలో గల డంపింగ్ యార్డులో పారవేశారు. మురుగు కాల్వలలో, సీ.సీ డ్రైనేజీలలో బ్లీచింగ్ పౌడర్ చల్లించి, పాకింగ్ మిషన్ ద్వారా స్ప్రే చేయించారు. ఇంటింటికి తిరుగుతూ, ఇంటి చుట్టూ చెత్తాచెదారాన్ని బుట్టలలో వేసుకోవాలని, జిపి ట్రాక్టర్ వచ్చినప్పుడు ట్రాక్టర్లలో వెయ్యాలని అధికారులు సూచించారు. అంతే కాకుండా నీటి కుండీలలో నీరు నిలువ ఉండకుండ చూసుకోవాలని ఇంటింటికి తిరుగుతూ అవగాహన కల్పించారు. ఇంటి చుట్టూ పరిసరాలను పరిశీలభంగా ఉంచుకోవాలని ఇంటి కుటుంబ సభ్యులకు ఆయా గ్రామాల కార్యదర్శులు గ్రామస్తులకు, కుటుంబ సభ్యులకు వివరించారు.

## ఇంటింట ఇన్నోవేటర్ కార్యక్రమం

**నిజాంబాద్ జూలై 25 ప్రజా జ్యోతి (బ్యూరో):** జక్రాన్పల్లి మండల కేంద్రంలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇంటింట ఇన్నోవేటర్ కార్యక్రమం గురించి ఎంపిడివో సతీష్ కుమార్ గ్రామ స్థాయిలో దీని గురించి విస్తృతంగా గ్రామసభ నిర్వహించి ప్రజలలో చైతన్యం కల్పించాలని గ్రామ పంచాయతీ సెక్రటరీలను కోరారు అదే విధంగా కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం మరియు ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలి అనే విషయం జిల్లా కోఆర్డినేటర్ సందీప్ రాజ్ వివరించారు. తదనంతరం ఇట్టి కార్యక్రమం యొక్క గోడ పత్రికలు ఆవిష్కరించడం మరియు ప్రతి పంచాయతీ కార్యదర్శికి ఒక గోడ పత్రికను అందజేయటం జరిగింది.



## గ్రామాలలో దొంగతనాల నివారణకు ఆయా గ్రామాల ప్రజలు, యువకులు పోలీసులకు సహకరించాలి



**ఆర్మూర్ జూలై 25 (ప్రజా జ్యోతి):** మోర్తాడ్ మండలంలోని ఆయా గ్రామాలలో మోర్తాడ్ ఎస్సై జి. అనిల్ కుమార్ సందర్శించి ఆయా గ్రామస్తులతో, యువకులతో సమావేశం ఏర్పాటు చేసి, దొంగతనాల నివారణకు ఆయా గ్రామాల ప్రజలు, యువకులు, గస్తి దళాలను ఏర్పాటు చేసుకొని, రాత్రివేళ గ్రామాల్లో తిరుగుతూ దొంగతనాలు నివారణకు పాటుపడాలని ఎస్సై సూచించారు. గ్రామాల్లో, కాలనీలో, నూతన వ్యక్తులు అనుమానాపద స్థితిలో కల్పిస్తే మోర్తాడ్ పోలీస్ స్టేషన్ సెల్ నంబర్ 8712659867 కు, లేదా 100 డయల్ కు ఫోన్ చేసే ఫోన్ చేయాలని కోరారు. ఎవరైనా ఇతర గ్రామాలకు వెళ్ళేటప్పుడు ఇంట్లో ఉన్న విలువైన బంగారం, నగలు, వెండి అభరణాలు, ఉంచవద్దని ఎస్సై తెలిపారు. ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు బయటకు కనేపడే విధంగా తాళాలు వేయవద్దని, ఇతర గ్రామాలకు వెళ్లేవారు పోలీసులకు సమాచారం అందించి వెళ్లాలన్నారు. దొంగతనాల నివారణలో ఆయా గ్రామాల ప్రజలు, యువకులు పోలీసులకు సహకరిస్తే దొంగతనాల నియంత్రణ చేయవచ్చని మోర్తాడ్ మండల ఎస్సై,జి. అనిల్ కుమార్ కోరారు..

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**ఆర్మూరు జూలై 25 (ప్రజా జ్యోతి):** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మాడుపల్లిలో కస్తూర్బా గాంధీ పాఠశాలను, మైనార్టీ పాఠశాలను మున్సిపల్ కమిషనర్ రాజు సందర్శించారు.. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి ఆయన సూచించారు.... అలాగే వంటశాల గదిని పరిశీలించారు... పిల్లలకు వేడివేడి భోజనాన్ని అందించాలని తెలియజేశారు.... విద్యార్థులు కూడా పరిశుభ్రతను పాటించాలని తెలిపారు.... కార్యక్రమంలో.. పూర్ణమౌళి గజానంద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 10 కోట్లు ఎస్ డి ఎఫ్ నిధులు అందజేయడం అభినందనీయం



**నిజామాబాద్ జూలై 25 ప్రజా జ్యోతి (బ్యూరో):** నిజామాబాద్ నగర అభివృద్ధిలో భాగంగా మన తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్య మంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్ (%ూ.ఐ.ఖీ%.) క్రింద ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రూ.10 కోట్లను ప్రకటించడము జరిగినది. అందులో భాగంగా ఈ రోజున నగరంలోని అన్ని ప్రాంతాలలో రోడ్ల బాగుచేయడము,కొత్తగా డ్రైనేజీలు, కల్వర్టులు నిర్మించడము కొరకు సుమారు 6.25 కోట్లు అలాగే విద్యార్థులకోసం ప్రభుత్వ స్కూల్,కాలేజీలలో అదనపు తరగతులు,మరుగుదోడ్ల నిర్మాణాల కోసం సుమారు 1.30 కోట్లు ఇవ్వడం జరిగింది.అన్ని కలిపి సుమారు 7.55 కోట్ల రూపాయలు ఈ రోజన మంజూరు చేయడము జరిగినది.మిగిలిన వాటిని నగరంలోని మంచినీటి వ్యవస్థ కోసము కేటాయించడము జరిగినది.కాబట్టి ఇట్టి 10 కోట్ల రూపాయలను మంజూరు చేసిన ముఖ్యమంత్రి కి అలాగే దీని కోసం కృషిచేసిన జిల్లా ఇంఛార్జు మంత్రిగారైన, జూపల్లి కృష్ణారావు కి, ప్రభుత్వ సలహాదారులు,నిజామాబాద్ నగర ఇంఛార్జు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కి నిజామాబాద్ నగర ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుల తరపున అందరికి ధన్యవాదాలు నగర కాంగ్రేస్ పార్టీ తరుపున తెలియజేస్తున్నట్లు కేశ వేణు తెలిపారు.

## ఎస్సీ ,ఎస్టీ ఉపాధ్యాయులకు తీరని నష్టం

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** ఎస్సీ ,ఎస్టీ ఉపాధ్యాయులకు సంబందించిన లెఫ్ట్ ఓవర్ వేకెన్సీ లను బ్యాక్ లాగ్ చేసి మరల ఆ పోస్ట్ లను ఎస్సీ ఎస్టీ లచే భర్తీ చేయాలనీ తెలంగాణ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘము జిల్లా అధ్యక్షులు మీసాల మల్లిక్ అన్నారు... కానీ నిబంధనలకు విరుద్ధంగా ఎస్సీ,ఎస్టీ ల యొక్క లెఫ్ట్ ఓవర్ వేకెన్సీ లను ఓపెన్ కేటగిరి వారికి బాధలయించే విదంగా స్కూల్ ఎడ్యుకేషన్ నుంచి జిల్లా అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి అన్ని జిల్లాల ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ కు తూట్లు పొడుస్తున్నట్లు ఇట్టి విషయమై ఎస్సీ ఎస్టీ కమిషన్ కు పిర్యాదు చేస్తున్నట్టు మీసాల మల్లిక్ తెలిపారు.

## ఇది బడా కార్పొరేట్ల బడ్జెట్ తప్ప రైతు కార్మిక పేద ప్రజల శ్రేయస్సు కోరే బడ్జెట్ కాదు

### సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు





**నిజామాబాద్,జులై 25 ప్రజా జ్యోతి (బ్యూరో):** భారత పార్లమెంటులో గురువారం ఎన్డీఏ మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 48.20 లక్షల కోట్ల బడ్జెట్ బడా కార్పొరేట్ల లాభాల కోసమే తప్ప దేశ ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించే విధంగా లేదనీ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు, అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్యలు మాక్లూర్ మండలంలోని మాణిక్ బండారు లో జూలై 25 తేదీన పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. దాసు, భూమయ్యలు మాట్లాడుతూఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు అయిన తెలుగుదేశం, జెడియు ప్రాధాన్యత ఇచ్చి, తెలంగాణ రాష్ట్రంపై కక్షపూరితంగా వ్యవహరించింది. దేశంలోని విద్య, వైద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి, ప్రజల కొనుగోలు శక్తిని పెంపొందించి అంశాన్ని మోడీ సర్కారు విస్మరించిందని వారన్నారు.నిత్యవసర సరుకుల ధరలను నియంత్రించి సామాన్యులపై భారం తగ్గించే చర్యలు తీసుకోకపోవడం విచారకరం. కార్పొరేట్, పెట్టుబడిదారుల, ధనవంతుల నుండి వసూలు చేసి ప్రత్యక్ష పన్నుల కన్నా, లేదా మధ్యతరగతి ఉద్యోగ ఉపాధి వర్గాల నుండి అధికంగా పన్నులు వసూలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వారు తెలిపారు. కార్మికుల ఉపాధి, ఉద్యోగ భద్రత, భవన నిర్మాణ, అసంఘటిత రంగాల కార్మికుల సంక్షేమ కోసం నిధులు కేటాయించలేదు. అన్నదాత రైతన్నలను నిరాశపరిచిందనీ , మోడీ రైతులకు ఇచ్చిన మాట తప్పిందని అన్నారు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే మౌళిక రంగాలను విస్మరించింది. జీఎస్టీ పన్నుల భారం నుండి పేదలను విముక్తి చేయలేదు. రక్షణ రంగానికి నిధులు తగ్గించింది. ప్రభుత్వ రంగాల పరిరక్షణ పైన ధ్యాస లేదు. ప్రజల జీవన పరిణామాలను పెంచే చర్యలు ఈ బడ్జెట్లో భూతద్దం పెట్టి చూసిన కనిపించవు. అందుకే ఇది సామాన్య ప్రజలకు ఉపయోగపడే బడ్జెట్ కాదని భావిస్తున్నామని వారు తెలిపారు. హిందూ మతం అంటూ ఊదరగొట్టిన మోడీ బృందం హిందువులకు ఒరగబెట్టిందేమీ లేదని వివరించారు. ఆర్థిక మంత్రి నిర్మల సీతారామ న్ కార్పొరేట్ సంస్థలు కనుసన్నల్లో ఉన్నట్లు స్పష్టమవుతుంది. గత ఆర్థిక సంవత్సర బడ్జెట్ తో పోలిస్తే7.8.శాతం సబ్సిడీలో కోత పెట్టింది. పర్యావరణ ముప్పు నుండి ప్రజల్ని కాపాడేందుకు నిధులు పెంచకపోవడం విచారకరం. గత బడ్జెట్లో కేంద్ర పర్యావరణ శాఖకు 3079.40 కోట్లు కేటాయిస్తే నేడు 3330 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపు కుందనీ వారు విమర్శించారు..తెలంగాణ నుండి ఇద్దరు మంత్రులు ఉన్న ఇసుమంత ప్రాధాన్యత ఇవ్వకపోవడం శోచనీయం. పునర్విభజన చట్ట ప్రకారం ఏపీకి నిధులు ఇచ్చినప్పుడు తెలంగాణకు కూడా ఇవ్వాలని విజ్ఞత కేంద్రానికి ఎందుకు లేదు? అని వారు ప్రశ్నించారు. మోడీ రాష్ట్రానికి ఇచ్చిన హామీ ప్రకారం బయ్యారం ఉక్కు పరిశ్రమ, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ములుగు లో గిరిజన యూనివర్సిటీకి నిధులు, పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టును గుర్తించి నిధులు ఇవ్వకపోవడం, మూసీ నది ప్రక్షాళన కై రాష్ట్ర సర్కార్ ప్రధానమంత్రి మోడీ కి మొర పెట్టుకున్న స్పందించకపోవడం విచారకరమని అన్నారు. మన రాష్ట్రం నుండి గెలుపొందిన 8 మంది ఎంపీలు ఏమి చేస్తున్నట్లు? "సబ్ కా సాథ్ ం సబ్ కా వికాస్"నినాదం బూటకమని స్పష్టమైందని తెలుపారు. ప్రతియేటా రెండు కోట్ల కొలువుల భర్తీ మోదీ సర్కార్ విస్మరించి, అన్యాయం చేస్తుంది. ఇది వికసిత బడ్జెట్ కాదని తెలంగాణకు విద్రోహం చేసిన బడ్జెట్ అని భావించాల్సి వస్తుంది. బిజెపి మిత్ర ప్రక్షాళన సంతృప్తి పరిచి, కుర్చీ కాపాడుకునే బడ్జెట్ అన్నారు. ఈ సమావేశంలో న్యూ డెమోక్రసీ నాయకులు కృష్ణ గౌడ్, రవి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ ఊపందుకున్న హుండీ దందా

మొదటి పేజీ తరువాయి

తాజాగా. కమ్మర్పల్లి మండలం బషీరాబాద్ కు చెందిన ఇద్దరు అన్నదమ్ములు హుండీ దందా చేస్తున్నామని నమ్మించి సౌదీ అరేబియాలో ఉంటున్న తెలంగాణ వాసులతో పాటు ఇతర రాష్ట్రాల వలస కార్మికులకు టోకరా వేశారు. దాదాపు రూ. 3.80 కోట్ల సొమ్మును వలస కార్మికుల నుంచి వసూలు చేసుకుని సౌదీ నుంచి ఊడయించారు.తమ బండారం ఎక్కడ బయటపడి ఇంటికి మీదికి వస్తారోనాని సందేహించి కుటుంబ సభ్యులను సైతం తమ వద్దకు రప్పించుకున్నారు.హుండీ వ్యాపారుల మోసంతో గల్ఫ్ దేశాలలో ఇంకా గుట్టుగా ఈ అక్రమ నగదు బదిలీ దందా జోరుగానే సాగుతో%శీ%దని తెలుస్తుంది. విదేశాలలో ప్రధానంగా గల్ఫ్ దేశాలైన యూఏఈ సౌదీ అరేబియా కువైట్ కత్తర్ వుమన్ గతంలో బ్యాంకింగ్ సేవలు విస్తరించక ముందు హుండీ ద్వారానే నగదు బదులు సాగేది. గల్ఫ్ లో ఉన్న కార్మికులు వారి కుటుంబాలకు డబ్బులు పంపించాలంటే హుండీ వ్యాపారులను ఆశ్రయించేవారు... వారు కరెన్సీ ధరలను పరిగణనలోకి తీసుకొని వలస కార్మికులు ఇచ్చే మొత్తంలో కొంత కమిషన్ కట్ చేయవచ్చుకోవడం లేదా కొంత పర్సంటేజీ ఎక్కువ చేసి కార్మికుల కుటుంబ సభ్యులకు సొమ్మును అందించేవారు. విదేశీ కరెన్సుని హుండీ వ్యాపారులు దాచుకొనికరెన్సీ విలువ పెరగగానే ఆయా దేశాలకు విక్రయించేవారు. అప్పటివరకు ఇంటి వద్ద ఉన్న తమ కుటుంబ సభ్యులు. బంధువులతో ఇక్కడ వలస కార్మికుల కుటుంబ సభ్యులకు సొమ్ము చెల్లించేవారు. బ్యాంకులో రద్దీని దృష్టిలో ఉంచుకొని గల్ఫ్ దేశాలను ఇండియాలోని ప్రధాన బ్యాంకుల బ్రాంచీలను కొనసాగిస్తున్నారు. వలస కార్మికులు రెండు మూడు నెలలకు ఒకసారి బ్యాంకులను వెళ్లకుండా హుండీ దందా చేసే వారికే విదేశీ కరెన్సీ అందించి ఇంటి వద్ద సొమ్ము చెల్లించాలని సూచిస్తున్నారు. అలాగే మనీ ట్రాన్స్ఫర్ కేంద్రాలు అంతట విస్తరించిన వీటిని వలస కార్మికులు వినియోగించ లేకపోతున్నారు, గల్ఫ్ లో ఉన్న ఎస్బిఐ, యూనియన్ తదితర వాణిజ్య బ్యాంకుల్లో క్యూ కట్టి ఇంటికి డబ్బులు పంపించడంలో వలస కార్మికులు బద్ధకస్తులయ్యారు అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. బ్యాంకుల సేవలను వినియోగించడంలో ఆసక్తి చూపలేకపోవడంతో హుండీ దందాకు క్రేజ్ పెరిగిందని తెలుస్తుంది. ఇదిలా ఉండగా గల్ఫ్ దేశాలలో చట్ట విరుద్ధంగా ఉంటున్న వారు తమ జీతాన్ని ఇంటికి పంపించాలంటే బ్యాంకులకు వెళ్లే పరిస్థితి లేదు. మీరు కచ్చితంగా హుండీవ్యాపారులను ఆశ్రయిస్తున్నారు, ఈ నేపథ్యంలో హుండీ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది..





## ఐఓబి బ్యాంకు పరిధిలోని రైతులకు రుణమాఫీ జరుగుతుంది

ప్రజా జ్యోతి ఎల్లారెడ్డిపేట జూలై 25



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు పరిధిలో ఉన్న రైతులకు రుణమాఫీ జరుగుత లేదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య గురువారం సాయంత్రం తెలిపారు. ఈ సందర్భంగా ఐఓబి బ్యాంకు పరిధిలోని రైతులకు రుణమాఫీ ఎందుకు అందడం లేదని సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. దీనిపై వెంటనే స్పందించిన కేకే మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో మాట్లాడి ఐ ఎఫ్.సికోడ్ విషయంలో చిన్న పొరపాటు జరిగిందని దీనిని రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ కు పంపించడం జరిగిందన్నారు. త్వరలో రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని అన్ని ఐఓబి బ్యాంకులలో రైతుల రుణమాఫీ వెంటనే జరుగుతుందని తెలిపారు. అన్నారు రైతుల సమస్యలపై వెంటనే స్పందించిన నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డికి రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

## హుజురాబాద్ ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి



**ప్రజాజ్యోతి కరీంనగర్ క్రైమ్:** కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని హుజురాబాద్ ఏసీపీ కార్యాలయాన్ని గురువారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి, ఐపీఎస్. తనిఖీ చేసారు. ఏసీపీ కార్యాలయంలో గల పెండింగ్ కేసులపై సమీక్షించారు వాటికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు . త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు.విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రౌడీ షీటర్లు , హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. దేశ వ్యాప్తంగా ప్రవేశపెట్టబడిన నూతన చట్టాల అమలు జరిగేలా చూడాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా డివిజన్ పరిధి పోలీస్ స్టేషన్ లోని అధికారుల ద్వారా ప్రజల్లో అవగాహనా పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. అక్రమ ఇసుక రవాణా , పి డి ఎస్ బియ్యం , పేకాట స్థావరాలను గుర్తించి ఆడేవారిని పట్టుకోవడం మొదలగు వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు.ఈ కార్యక్రమం లో హుజురాబాద్ ఏసీపీ శ్రీనివాస్ జి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ ,ఎస్టీ ఉపాధ్యాయులకు తీరని నష్టం

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** ఎస్సీ ,ఎస్టీ ఉపాధ్యాయులకు సంబందించిన లెఫ్ట్ ఓవర్ వేకెన్సీ లను బ్యాక్ లాగ్ చేసి మరల ఆ పోస్ట్ లను ఎస్సీ ఎస్టీ లచే భర్తీ చేయాలనీ తెలంగాణ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘము జిల్లా అధ్యక్షులు మీసాల మల్లిక్ అన్నారు... కానీ నిబంధనలకు విరుద్ధంగా ఎస్సీ,ఎస్టీ ల యొక్క లెఫ్ట్ ఓవర్ వేకెన్సీ లను ఓపెన్ కేటగిరి వారికి బాధలయించే విదంగా స్కూల్ ఎడ్యుకేషన్ నుంచి జిల్లా అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి అన్ని జిల్లాల ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ కు తూట్లు పొడుస్తున్నట్లు ఇట్టి విషయమై ఎస్సీ ఎస్టీ కమిషన్ కు పిర్యాదు చేస్తున్నట్టు మీసాల మల్లిక్ తెలిపారు..

